క్లుప్తంగా

బెడ్‌షీట్‌ల పంపిణీ

నల్లగొండ: కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్, ఎన్జీవోల సహకారంతో గురువారం నల్లగొండలోని ప్రభుత్వ బాలికల ఎస్సీ డీడీ కాలేజ్ హాస్టల్ ఏ, బి బ్లాక్‌లకు 300 బెడ్ షీట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సీఈఓ ఎంవీ గోనారెడ్డి మాట్లాడుతూ హాస్టళ్ల, విద్యా సంస్థల్లో మౌలిక సదుపాయాలకు ఫౌండేషన్ తరఫున సహకారం అందిస్తామని అన్నారు.

కృత్రిమ కాలు అందజేత

నకిరేకల్: కట్టంగూరు మండలం ఎర్రసానిగూడెంకు చెందిన వృద్ధుడు బండారు భిక్షంకు కాలు లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. దీంతో లయన్స్ సెంటిరియల్ క్లబ్ పాస్ట్ జోన్ చైర్మన్ రావిరాల అశోక్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ వారి సహకారంతో గురువారం నకిరేకల్‌లో ఆ క్లబ్ జిల్లా గవర్నర్ రేపాల మదన్‌మోహన్ చేతుల మీదుగా కృత్రిమ కాలు అందజేశారు. అదేవిధంగా నిత్యావసర సరుకులను కూడా పంపిణీ చేశారు. కార్యక్రమంలో సెంటినియల్ క్లబ్ అధ్యక్షుడు కందాల ప్రేమ్‌నాథ్‌రెడ్డి, ప్రతినిధులు యానాల రజనీకాంత్‌రెడ్డి, ఉడిపి చంద్రశేఖర్‌శెట్టి, బూత్కూరి వెంకట్‌రెడ్డి, యానాల రాంరెడ్డి, వంటిపాక సోమష్ పాల్గొన్నారు.

కవి జాషువాకు ఘన నివాళి

నల్లగొండ టూటౌన్ : కవి జాషువా వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి తెలుగు శాఖ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ యూనివర్సిటీలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంజీయూ ప్రజా సంబంధాల అధికారి డాక్టర్ లక్ష్మల్ల మధు, తెలుగు శాఖ అధ్యాపకుడు నరసింహం, డాక్టర్ ఆనంద్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

న్యాయం చేయాలి

నల్లగొండ: పట్టణంలో ఎన్‌హెచ్ 565 బైపాస్‌లో భూమి కోల్పోయిన తమకు తీవ్ర అన్యాయం జరుగుతోందని బాధితులు వాపోయారు. మామిళ్లగూడ వద్ద బైపాస్ రోడ్డు వల్ల భూమి కోల్పోతున్న బాధితులు గురువారం నల్లగొండ పట్టణంలోని రామగిరి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇటీవల హౌసింగ్ బోర్డ్‌లో ప్రభుత్వం మామిళ్లగూడ చెందిన భూములను రూ.30,000 వేల చొప్పున వేలం పాటలో అమ్మారని తెలిపారు. అదే సర్వే నంబర్‌లో ఉన్న తమ భూములకు రూ.5000 మాత్రమే ఇస్తామనడం ఎంత వరకు న్యాయమని ప్రశ్నించారు. రమాదేవి, హాస్య, ఖాజా మొయినుద్దీన్, కార్తీక్, లింగయ్య, జానిరెడ్డి, సతీష్‌రెడ్డి, సౌందర్య, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాల నిర్వహణపై శిక్షణ

నల్లగొండ : పాఠశాల గ్రంథాలయాల నిర్వహణ, రీడింగ్ కార్నర్ నిర్వహణపై గురువారం మర్రిగూడ మండల కేంద్రంలో మండల పరిధిలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎంఈఓ బిట్టు శ్రీనివాస్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కళా శ్రీనివాస్, మాలతి, రిసోర్స్ పర్సన్స్ లచ్చిరాం, వెంకట్‌కుమార్, ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు నాగయ్య, విఠల్, లక్ష్మీ, రాజేశ్వరి, అల్వాల్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపేందర్, అంజయ్య, రజనీకాంత్, వెంకట్‌కుమార్ పాల్గొన్నారు.

చిన్నారి చికిత్సకు చేయూత



ఆర్థికసాయం చేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

నార్కట్‌పల్లి: సంస్థాన్ నారాయణపురం మండలం వాయిలపల్లికి చెందిన అనూష-అశోక్ దంపతులకు నెలలు నిండని ఆడపిల్ల జన్మించింది. వైద్యులు ఆ పాపను ఐసీయూలో ఉంచి ప్రత్యేక వైద్యం చేయాలని అందుకు రూ.3 లక్షలు ఖర్చవుతుందని తెలిపారు. ఆపాప తల్లిదండ్రులు రూ.లక్ష వైద్యానికి ఖర్చు పెట్టి డబ్బులు చాలక నార్కట్‌పల్లిలోని ఆపద్బాంధవ్ ఫౌండేషన్‌ను సాయం కోరారు. స్పందించిన ఫౌండేషన్ అధ్యక్షుడు పంజాల శశికుమార్, ఎగ్జిక్యూటివ్ మెంబెర్ జెర్రిపోతుల వినయ్ గురువారం నార్కట్‌పల్లిలో రూ.41,400 ఆ పాప తండ్రి అశోక్‌కు అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పొట్టపంగ గణేష్ , దూదిమెట్ల సాయి కుమార్ వినయ్, ఉపేందర్, రాజు, గణేష్, అఖిల్, రామాచారి పాల్గొన్నారు.

రాజకీయంగా ఎదగాలి

నకిరేకల్: మహిళలు రాజకీయంగా ఎదిగనప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని వెల్డన్ జాతీయ కోఆర్డినేటర్ స్టెప్పిన్, జాతీయ ఫైనాన్స్ కోఆర్డినేటర్ జాన్ పీటర్ అన్నారు. నకిరేకల్ మండలం ఓగోడు గ్రామంలోని ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో బోస్కో సేవా కేంద్రం సహకారంతో మహిళలకు మహిళా నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని గురువారం వారు పరిశీలించి మాట్లాడారు. సొసైటీ అధ్యక్షుడు వాడపల్లి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో వెల్డన్ తెలంగాణ, ఆంధ్ర కోఆర్డినేటర్లు అంబేద్కర్, శిరీషా పాల్గొన్నారు.

జిల్లా గౌరవాధ్యక్షుడిగా సత్తయ్య

నల్లగొండ: పీఆర్‌టీయూ టీఎస్ జిల్లా గౌరవాధ్యక్షుడిగా మునుగోడు మండలం కొరటికల్ పీఎస్ హెచ్‌ఎం తిరందాసు సత్తయ్య నియమితులయ్యారు. తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి, కాలం నారాయనరెడ్డిలకు సత్తయ్య ధన్యవాదాలు తెలిపారు.



అధ్వానంగా ఉన్న బొల్లేపల్లి చిన్నసూరారం రోడ్డు



పెరిందేవిగూడెం రోడ్డుపై నిలిచిన వర్షపు నీరు

చిత్తడిగా గ్రామీణ రోడ్లు

- గుంతల్లో నిలుస్తున్న వర్షపు నీరు
- మరమ్మతులకు నోచుకోని రహదారులు
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

కట్టంగూర్ : ప్రభుత్వాలు మారుతున్నా గ్రామాలకు వెళ్లే రోడ్ల రూపురేఖలు మారడం లేదు. రోడ్లు అధ్వానంగా ఉండడంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కట్టంగూర్ మండలంలోని బొల్లేపల్లి గ్రామం నుంచి నల్లగొండ, నకిరేకల్, పెరిందేవిగూడెం, చిన్న సూరారం, పెద్దసూరారం గ్రామాలకు వెళ్లే మట్టి రోడ్లన్నీ మూడు రోజులుగా కురుస్తున్న చిన్నపాటి వర్షాలకే అధ్వానంగా మారాయి. గుంతల్లో వర్షపు నీరు నిల్వ ఉండి వాహనదారులు ప్రయాణం చేసేందుకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

కంకరతేలి, గుంతలు ఏర్పడి..

బొల్లేపల్లి నుంచి పలు గ్రామాలకు వెళ్లే మట్టిరోడ్ల పరిస్థితి దారుణంగా ఉన్నప్పటికీ ఐదు సంవత్సరాలుగా అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. బొల్లేపల్లి నుంచి నల్లగొండ రోడ్డు వరకు నాలుగు కిలోమీటర్లు, పెరిందేవిగూడెంకు కిలోమీటరు, చిన్న సూరారం గ్రామానికి 2.5 కిలోమీటర్లు, పెద్దసూరారం నాలుగు కిలోమీటర్ల దూరం ఉంటుంది. ఈ రోడ్లన్నీ కంకరతేలి, గుంతలు ఏర్పడి, రోడ్లకు ఇరువైపులా చెట్లు పెరిగి ప్రమాదకరంగా మారాయి. నిత్యం పలు పనుల నిమిత్తం గ్రామస్తులు కట్టంగూర్ మండల కేంద్రానికి, జిల్లా కేంద్రానికి, నకిరేకల్‌కు ఈ దారులగుండా రాకపోకలు సాగిస్తుంటారు. బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రజలు ఆటోల్లో ప్రయాణిస్తూ నరకయాతన అనుభవిస్తున్నారు. రోడ్లపై పెద్దపెద్ద గుంతలు ఏర్పడడంతోపాటు కంకర తేలడంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. పలుమార్లు సంబంధిత అధికారులకు తెలియజేసినా ఎవరూ పట్టించుకోవడం లేదని పెరిందేవిగూడెం, బొల్లేపల్లి గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇటీవల కురిసిన వర్షానికి రోడ్డుపై ఉన్న గుంతల్లో నీరు నిలవడంతోపాటు బురదమయంగా మారి రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలుగుతోంది. బొల్లేపల్లి నుంచి పెరిందేవిగూడెం గ్రామానికి వెళ్లే రోడ్డు పరిస్థితి అధ్వానంగా తయారైంది. సంబంధిత అధికారులు స్పందించి మట్టి రోడ్లను బీటీ రోడ్లుగా మార్చాలని ఆయా గ్రామ ప్రజలు వాహనదారులు కోరుతున్నారు.

బీటీ రోడ్లుగా మార్చాలి



బొల్లేపల్లి గ్రామం నుంచి పెరిందేవిగూడెం, చిన్న సూరారం, పెద్ద సూరారం, నల్లగొండకు వెళ్లే రోడ్లపై కంకర తేలడంతోపాటు పెద్దపెద్ద గుంతలు ఏర్పడ్డాయి. దీంతో ఈ దారుల గుండా వెళ్లేందుకు ద్విచక్ర వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాలు కురవడంతో రోడ్లన్నీ బురదమయంగా మారాయి. సంబంధిత అధికారులు చొరవ చూపి మట్టి రోడ్లను బీటీ రోడ్లుగా మార్చాలి. –వరికుప్పల విక్టరీ, బొల్లేపల్లి

గవర్నర్‌ను కాదు.. అందరి ప్రతినిధిని



లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ మదన్‌మోహన్‌ను సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

నల్లగొండ టౌన్: అందరి సహాయ సహకారాలతో లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్‌గా ఎదిగానని, తాను గవర్నర్ కాదని అందరి ప్రతినిధిని అని లయన్ మదన్‌మోహన్ అన్నారు. అమెరికాలోని ఓర్‌ల్యాండ్ నగరంలో 320 జిల్లా గవర్నర్‌గా ప్రమాణ స్వీకారం చేసి గురువారం జిల్లా కేంద్రానికి వచ్చిన సందర్భంగా లయన్స్ క్లబ్ సభ్యులు మదన్‌మోహన్-విజయలక్ష్మి దంపతులకు ఘన స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సేవా కార్యక్రమాల్లో శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు కేవీ.ప్రసాద్, జగిని భీమయ్య, మోహన్‌రావు, కోడె సతీష్‌కుమార్, చిలుకూరి రామకృష్ణ, గట్టుపల్లి అశోక్‌రెడ్డి, కొండపల్లి రేణుక, డాక్టర్ మోహన్‌రెడ్డి, నేతి రఘుపతి, కె.ఎస్.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సేవల్లో పోటీతత్వం ఉండాలి

నకిరేకల్ : సేవల్లో పోటీతత్వం ఉండాలని లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ రేపాల మదన్‌మోహన్ అన్నారు. గవర్నర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన తరువాత మొదటిసారిగా తాటికల్ శివారులోని లయన్స్ వృద్ధాశ్రమానికి గురువారం ఆయన వచ్చారు. ఈ సందర్భంగా ఆయనకు నకిరేకల్ లయన్స్ క్లబ్ నవ్య, సెంటినియల్ క్లబ్ ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. ఆశ్రమంలో మొక్కలు నాటి పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ జిల్లాలోని అన్ని క్లబ్‌లు పోటీతత్వంతో సేవా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా వైస్ గవర్నర్ కేవీ ప్రసాద్, ఆశ్రమం చైర్మన్ ఎస్.రాంమోహన్ రావు, కార్యదర్శి ఎల్లపురెడ్డి యాదగిరిరెడ్డి, ఆయా క్లబ్‌ల అధ్యక్షులు రేపాల సతీష్, ఎస్.రమాదేవి, కందాల ప్రేమ్‌నాథ్‌రెడ్డి,క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం అందజేత



నకిరేకల్ : నగదు అందజేస్తున్న ప్రతినిధులు

నకిరేకల్ : ఇటీవల తాటిచెట్టు ఎక్కుతూ ప్రమాదవశాత్తు జారిపడి మృతి చెందిన కేతేపల్లి మండలం చీకటిగూడెంకు చెందిన అల్దాస్ జానయ్య కుటుంబానికి కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా ఆధ్వర్యంలో నకిరేకల్‌లోని సీపీఎం కార్యాలయంలో గురువారం రూ.20 వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో కల్లు గీత సంఘం జిల్లా అధ్యక్షుడు కొండ వెంకన్నగౌడ్, నాతి గణేశ్, బాల్నే రామచంద్రు, రాచకొండ వెంకట్‌గౌడ్, ఉప్పల గోపాల్, కొప్పుల అంజయ్య, గుడుగంట్ల బుచ్చిరాములు, జేరిపోతుల జానయ్య, పాడిచెటి వీరయ్య, దోరెపల్లి ఎల్లయ్య, చౌగోని నాగయ్య పాల్గొన్నారు.

కేతేపల్లి: మండలంలోని చీకటిగూడెం గ్రామానికి చెందిన గీత కార్మికుడు ఆల్దాసు జానయ్య ఇటీవల తాటి చెట్టుపై నుంచి కిందపడి మృతి చెందాడు. జానయ్య కుటుంబానికి ఆర్థిక చేయూత అందించాలనే ఉద్దేశంతో అతడి స్నేహితులు, గ్రామస్తులు సేకరించిన రూ.3.02 లక్షలను గురువారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోట వెంకటేశ్వరావు, గ్రామస్తులు దాచేపల్లి నాగేశ్వరరావు, వెంబడి రమేష్, ఆల్దాసు సతీష్, లింగయ్య, బుద్ది గణేశ్ పాల్గొన్నారు.

శాలిగౌరారం: మండలంలోని రామగిరి గ్రామానికి చెందిన నంద్యాల సైదులు ఇటీవల గుండెపోటుకు గురై మృతిచెందాడు. స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో సైదులుతోపాటు 1994–95 విద్యా సంవత్సరంలో ఎస్సెస్సీ చదివిన స్నేహితులు గురువారం సైదులు కుటుంబాన్ని పరామర్శించి రూ.33 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. బట్ట సైదులు, దునుక వెంకన్న, ఆకవరం శ్రీనివాసాచారి, నారగోని వీరయ్య, వడ్లకొండ భిక్షం, వాడపల్లి జగన్, ఓగోటి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలను అమలు చేయాలి

కట్టంగూర్ : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు డా.గోవింద నరేష్‌మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం కట్టంగూర్ మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఎమ్మార్పీఎస్, వీహెచ్‌పీఎస్, చేయూత పెన్షన్‌దారుల సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు రూ.6వేలు, అన్ని రకాల పెన్షన్‌దారులకు రూ.4వేలు పెంచాలని డిమాండ్ చేస్తూ మంద కృష్ణమాదిగ నేతృత్వంతో ఆగస్టు 13న ఎల్‌బీ స్టేడియంలో చేపట్టే పెన్షన్‌దారుల మహాగర్జనను జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో కట్టంగూర్ మండల ఎమ్మార్పీఎస్ ఇన్‌చార్జ్ వంగూరి ప్రసాద్, మండల అధ్యక్షుడు మేడి శ్రీనివాస్, గద్దపాటి దానయ్య, మైనం దేవేందర్, పిల్లి రవి, దాసరి ప్రవీణ్, వెంకట్‌రత్నం, గాదె రాజు, జిల్లా వెంకటేశ్వర్లు, నాగేష్, వంటిపాక వెంకన్న పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జన్మదిన వేడుకలు



నల్లగొండ టూటౌన్ : కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, బండా నరేందర్‌రెడ్డి



నకిరేకల్ : కేక్ కట్ చేస్తున్న మాజీ ఎంపీ బడుగుల, మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నల్లగొండ టూటౌన్ : బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌జన్మదిన వేడుకలను నల్లగొండ పట్టణంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, జెడ్పీ మాజీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి కేక్ కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, కటికం సత్తయ్యగౌడ్, చీర పంకజ్‌యాదవ్, రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, మాలె శరణ్యారెడ్డి, నిరంజన్ వలీ, అభిమన్యు శ్రీనివాస్, బోనగిరి దేవేందర్, పల్‌రెడ్డి రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

నకిరేకల్ : బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను నకిరేకల్ పట్టణంలో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సూర్యాపేట జిల్లా బీఆర్‌ఎస్ అధ్యక్షుడు బడుగుల లింగయ్య, జెడ్పీ మాజీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డితో కలిసి చిరుమర్తి లింగయ్య కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో చిరుమర్తి లింగయ్య రక్తదానం చేశారు. డాక్టర్ చెరుకు సుధాకర్, మార్కెట్, మున్సిపల్ మాజీ చైర్మన్‌లు కొప్పుల ప్రదీప్‌రెడ్డి, రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, మాజీ జెడ్పీటీసీ మాద ధనలక్ష్మీ, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ప్రగడపు నవీన్‌రావు, మారం వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలి

చిట్యాల: సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలని డీఎంహెచ్‌ఓ పుట్ల శ్రీనివాస్ వైద్యసిబ్బందికి సూచించారు. చిట్యాల మండలం వెలిమినేడు గ్రామ పీహెచ్‌సీని గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని ఓపీ, మెడిసిన్ స్టాక్ రిజిస్టర్‌లతో పాటుగా ల్యాబ్‌ను పరిశీలించారు. అనంతరం రోగులతో మాట్లాడుతూ వర్షాకాలంలో దోమలతో వచ్చే జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆయన వెంట డాక్టర్ యు.నర్సింహ, సిబ్బంది ఉన్నారు.

102 అంబులెన్స్‌ను సద్వినియోగం చేసుకోవాలి

మునుగోడు: నిరుపేద గర్భిణులు, బాలింతలను ఉచితంగా ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన 102 అంబులెన్స్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి నల్లగొండ జిల్లా మేనేజర్ సలీం కోరారు. గురువారం నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రి నుంచి పలువురు గర్భిణులు, బాలింతలను మునుగోడుకు 102 అంబులెన్స్‌లో తీసుకొచ్చి వారి ఇళ్ల వద్ద దింపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు మండలం నుంచి గర్భిణులు, బాలింతలను ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లేందుకు 102 వాహనం ప్రతి సోమ, గురువారాలు మునుగోడుకు వస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా మేనేజర్ మధు, డాక్టర్ నర్మద, సూపర్‌వైజర్ మంగీబాయి, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో పాట చిత్రీకరణ

చిట్యాల: మండలంలోని వట్టిమర్తి అంగన్‌వాడీ కేంద్రంలో నేటి బాలలే.. రేపటి పౌరులు అనే పాట చిత్రీకరణ గురువారం ప్రారంభించారు. ఈ పాటను అంగన్‌వాడీ టీచర్ అక్కెనపల్లి ఇందిర రచించి గానం చేయగా, భీష్మాచారి దర్శకత్వం వహించారు. తుడిమిల్ల అక్షయ కీర్తన్ సంగీత దర్శకుడిగా, కాసోజు నర్సింహాచారి కొరియాగ్రాఫర్‌గా పనిచేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ నర్రా వినోదమోహన్‌రెడ్డి, ఉత్తరపల్లి నర్సింహాచార్యులు మేడి హరికృష్ణ, భిక్షంరెడ్డి, బూరుగు వెంకటేశ్వర్లు, రాజు, ముషం శ్రీనివాసులు, అశోక్, ఇద్దులు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యం మేరకు మొక్కలు నాటాలి



మాట్లాడుతున్న స్థానిక సంస్థల ఇన్‌చార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్

నల్లగొండ: వన మహోత్సవం కింద ఆగస్టు 15 నాటికి ఆయా శాఖలు లక్ష్యం మేరకు మొక్కలు నాటే కార్యక్రమాన్ని పూర్తి చేయాలని స్థానిక సంస్థల ఇన్‌చార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంపీడీఓలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు ముమ్మరం చేయాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పోలీసుల సహకారంతో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించాలన్నారు. సమావేశంలో గృహ నిర్మాణ శాఖ పీడీ రాజ్ కుమార్, డీఆర్‌డీఓ శేఖర్ రెడ్డి, డీపీఓ వెంకయ్య, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బీజేపీ అభ్యర్థుల విజయానికి కృషి చేయండి



చిట్యాల: సమావేశంలో మాట్లాడుతున్న నూకల వెంకటనారాయణరెడ్డి

చిట్యాల: త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల విజయానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు శక్తి వంచన లేకుండా కృషిచేయాలని చిట్యాల మండలం బీజేపీ ఎన్నికల ప్రభావి నూకల వెంకటనారాయణరెడ్డి అన్నారు. చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో గురువారం నిర్వహించి పార్టీ ఎన్నికల కార్యశాల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులను సమష్టి నిర్ణయంతో ఎంపిక చేయాలన్నారు. ఇందుకు పార్టీ సీనియర్ నాయకులు గ్రామాల్లోని పార్టీ నాయకులకు సహకరించాలని సూచించారు. బీజేపీ మండల అధ్యక్షుడు పీక వెంకన్న అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పార్టీ ఎన్నికల కన్వీనర్ మైల నర్సింహ, మండల మాజీ అధ్యక్షుడు పొట్లపల్లి నర్సింహగౌడ్, మండల ప్రధాన కార్యదర్శులు గరిషే నరేష్, పున్న విష్ణు, జిల్లా కౌన్సిల్ సభ్యుడు అంశల అనిల్, ఉపాధ్యక్షుడు లింగస్వామి, వెంకన్న, గడిగల కోటేష్, బొడిగె లక్ష్మయ్య, పాపని వాసుదేవ్, వెల్థి రాఘవరెడ్డి, అంజన్ కుమార్, గోపాల్‌రెడ్డి, నర్సింహ పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలి

నల్లగొండ : రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు సత్తా చాటాలని బీజేపీ మర్రిగూడ మండల ప్రభారి కోమటి వీరేశం అన్నారు. గురువారం మర్రిగూడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి యాస అమరేందర్‌రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు పిట్టల శ్రీనివాస్, నాయకులు గ్యార గోపాల్, వేనేపల్లి శ్రీనివాస్‌రావు, కేసరి రవీందర్‌రెడ్డి, గ్యార యాదగిరి, సైదులుయాదవ్, చాపల వెంకటేష్, రాకొండ ప్రదీప్‌రెడ్డి, రామలింగం, భాస్కర్‌నాయక్, లింగస్వామి, నాగరాజు, రమావత్ చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

విద్య, ఉపాధి కోసం యువత పోరాడాలి



సైకిల్ యాత్రను ప్రారంభిస్తున్న కోట రమేష్

నకిరేకల్ : యువత.. వ్యసనాలకు దూరంగా ఉంటూ విద్య ఉపాధి కలనకు పోరాడాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేష్ పిలుపునిచ్చారు. గంజాయి నిర్మూలన, ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లను రద్దు చేయాలని కోరుతూ డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన సైకిల్ యాత్రను గురువారం నకిరేకల్‌లో జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డగ్స్, గంజాయి, మాదక ద్రవ్యాలు, మద్యపానం వల్ల యువకులు జీవితాలను కోల్పోతున్నారన్నారు. సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లం మహేష్ మాట్లాడుతూ ఈసైకిల్ యాత్ర నకిరేకల్‌లో ప్రారంభమై మునుగోడు, దేవరకొండ, సాగర్, నల్లగొండ మీదుగా సాగి ఆగస్టు 2న మిర్యాలగూడలో ముగుస్తుందన్నారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ వరంగల్ జిల్లా కార్యదర్శి రావుల రాజు, సీపీఎం నకిరేకల్ మండల కార్యదర్శి రాచకొండ వెంకట్‌గౌడ్, లకపాకరాజు, వంటిపాక వెంకటేశ్వర్లు, రవినాయక్, పుల్లెం శ్రీకర్, పఠాని శ్రీను, వడ్డగాని మహేష్, గద్దపాటి సుధాకర్, గుండాల నరేష్, కట్టా లింగస్వామి, దేశబోయిన నర్సింహ, నరేష్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి



నార్కట్‌పల్లి: వినతిపత్రం అందిస్తున్న నాయకులు

నాంపల్లి: ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం నాంపల్లి మండల కేంద్రంలో తహసీల్దార్‌కు ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు వినతి పత్రం అందజేశారు. సంఘం మండల ప్రధాన కార్యదర్శి కస్పరాజు వెంకన్న, గారే సంపత్, నాగిల్ల లక్ష్మణ్, శంకరయ్య, సైదులు, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి

కనగల్: ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల స్టీరింగ్ కమిటీ నాయకులు కనగల్ తహసీల్దార్ బి.పద్మకు వినతిపత్రం అందజేశారు. కమిటీ మండల బాధ్యుడు ఎండీ.సైదుద్దీన్ అహ్మద్, అంజయ్య, ఎ.రవీందర్, ఆర్.సురేష్ పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి: ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్‌పీఓ) ఆధ్వర్యంలో నార్కట్‌పల్లిలో తహసీల్దార్‌కు సంఘం జిల్లా నాయకులు నర్రా శేఖర్‌రెడ్డి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో టి.వెంకటేశ్వర్లు, అరుణ, రవీందర్‌రెడ్డి, ఆదినారాయణ, నరేష్, వెంకటేశ్వర్లు, ధర్మయ్య, ప్రతాపరెడ్డి పాల్గొన్నారు.

తిప్పర్తి : ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట సమితి ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌కు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్ ప్రక్రియకు వెంటనే షెడ్యూల్ ప్రకటించాలని, ఖాళీగా ఉన్న ఎంఈఓ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, ఏకీకృత సర్వీసు రూల్స్ రూపొందించి ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి నలపరాజు వెంకన్న, బి.సురేందర్‌రెడ్డి, డీటీఎఫ్ నాయకులు లింగమల్లు, యూటీఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు ఖైరొద్దీన్, ఆదిమల్ల శ్రీనివాస్, వీరాచారి, వెంకట్‌రావు, విద్యాసాగర్ సైదులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

హమాలీ రేట్లు పెంచాలి

నల్లగొండ టౌన్: పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా హమాలీ కూలి ధరలు పెంచాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ.సలీం, జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య డిమాండ్ చేశారు. గురువారం పట్టణ ఎగుమతి, దిగుమతి హమాలీ వర్కర్స్ యూనియన్ సమావేశంలో వారు మాట్లాడారు. అవుట రవీందర్, బొరెష్ మారయ్య, లక్ష్మీపతి, కె.వీరబాబు, అంబర్ల అంజయ్య, దూదిమెట్ల వెంకన్న, కారింగ్ జగదీష్, నాగరాజు, చంద్రమౌళి, మురళి పాల్గొన్నారు.

28న కలెక్టరేట్ ఎదుట ధర్నా

నల్లగొండ : మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు పెండింగులో ఉన్న బిల్లులు, వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 28వ తేదీన కలెక్టరేట్ ఎదుట జరిగే ధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సీఐటీయూ) జిల్లా కార్యదర్శి పోలె సత్యనారాయణ, అద్దంకి నరసింహ పిలుపునిచ్చారు. గురువారం నల్లగొండ పట్టణంలో పానగల్లు ఉన్నత పాఠశాలలో కార్మికులతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు.

కరపత్రం ఆవిష్కరణ

నార్కట్‌పల్లి: దర్వేశిపురం ఎల్లమ్మ అమ్మవారి శ్రావణ మాసం తొలి బోనం జాతరకు సంబంధించి కరపత్రాన్ని నార్కట్‌పల్లి కుమ్మర్ల సంఘం ఆధ్వర్యంలో గురువారం నార్కట్‌పల్లిలోని కుమ్మర సంఘం భవనంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో బోనాల జాతర జిల్లా వైస్ చైర్మన్ రాధారపు భిక్షపతి, సలహాదారులు నిమ్మనగోటి లింగయ్య, నిమ్మనగోటి వెంకన్న, మాసంపల్లి సైదులు, రాధారపు అంజయ్య, రాధారపు యాదగిరి, బండారు సత్యనారాయణ, రాధారపు నరసింహ, శివశంకర్, మాసంపల్లి సురేందర్, పరమేష్ పాల్గొన్నారు.

లక్ష్యాన్ని పూర్తి చేయాలి

తిప్పర్తి : వన మహోత్సవంలో భాగంగా తిప్పర్తి మండలానికి నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని తిప్పర్తి ఎంపీడీఓ సుధాకర్ అన్నారు. గురువారం తిప్పర్తి మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనం ఆవరణలో ఆయన మొక్కలు నాటి మాట్లాడారు.

కలెక్టర్‌కు ఫిర్యాదు

శాలిగౌరారం: మండలంలోని వల్లాల గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు జరిగాయంటూ ఆ గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ పార్టీ యువజన విభాగం జిల్లా నాయకుడు భూపతి ఉపేందర్ గురువారం శాలిగౌరారం మండల కేంద్రంలో కలెక్టర్ ఇలా త్రిపాఠికి ఫిర్యాదు అందజేశారు. ఆయనవెంట గుండ్లపల్లి రవీందర్, జోలం గట్టయ్య, రాగి దావీద్, బొడ్డు మల్లేష్ ఉన్నారు.

బోధనా నైపుణ్యాలు మెరుగుపరుచుకోవాలి

నాంపల్లి: ఉపాధ్యాయులు బోధనా నైపుణ్యాలను ఎప్పటికప్పుడు మెరుగుపరుచుకోవాలని ముష్టిపల్లి జీహెచ్‌ఎం మునగాల శ్రీనివాసరావు అన్నారు. గురువారం ముష్టిపల్లి జెడ్పీ హైస్కూల్‌లో ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయుల కాంప్లెక్స్ సమావేశంలో ఆయన మాట్లాడారు.

సీపీఎం నాయకుడు మృతి

కేతేపల్లి: ఉప్పలపహాడ్ గ్రామానికి చెందిన సీపీఎం నాయకుడు అంతటి సోమయ్య అనారోగ్యంతో గురువారం మృతి చెందాడు. సోమయ్య మృతదేహాన్ని సీపీఎం మండల కార్యదర్శి సీహెచ్.లూర్దు మారయ్య సందర్శించి నివాళులర్పించారు.

భక్త మార్కండేయ శివాలయంలో పూజలు

నాంపల్లి: మండల కేంద్రంలోని భక్త మార్కండేయ శివాలయంలో గురువారం అమావాస్య సందర్భంగా ఆలయ అర్చకుడు కర్నాటి పెద్ద పాపయ్య ఆధ్వర్యంలో పరమశివుడికి రుద్రాభిషేకం చేశారు. అనంతరం భక్తులకు ఆలయ కమిటీ చైర్మన్ కోట రఘునందన్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.

గోరింటాకు వేడుక



చిట్యాల : చిన్నకాపర్తి గ్రామం సౌమ్య విద్యామందిర్‌లో గోరింటాకు వేడుకల్లో విద్యార్థినులు



నల్లగొండ పట్టణం పానగల్లు రోడ్డులోని శ్రీనగర్ కాలనీలో..